ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 18.07.2024 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. భారతదేశ మొట్టమొదటి విదేశీ జన్ ఔషధి కేంద్రాన్ని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ మారిషస్‌లో నిన్న ప్రారంభించారు.
2. NEET-UG 2024 వివాదానికి సంబంధించిన పలు దావాలపై సుప్రీంకోర్టు నేడు విచారణ చేపట్టనుంది.
3. బంగ్లాదేశ్ లో కోటా రిఫార్మ్ మూవ్ మెంట్ ల సమన్వయ కమిటీ కోటా వ్యవస్థలో సంస్కరణలు తీసుకురావడానికి శాంతియుతంగా దేశవ్యాప్తంగా పూర్తి బంద్ పాటించాలని పిలుపునిచ్చింది.
4. తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా మహిళా హక్కుల కార్యకర్త నేరెళ్ల శారద నిన్న హైదరాబాద్‌లో బాధ్యతలు స్వీకరించారు.

-------

**JAISHANKAR- JAN AUSHADI MAURITIUS**

భారతదేశ మొట్టమొదటి విదేశీ జన్ ఔషధి కేంద్రాన్ని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ మారిషస్‌లో నిన్న ప్రారంభించారు. ఈ ఏడాది ప్రారంభంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేసిన వాగ్దానాన్ని నెరవేర్చే క్రమంలో ఈ జన ఔషధి కేంద్రాన్ని ప్రారంభించినట్లు డాక్టర్ జైశంకర్ పేర్కొన్నారు. ఇండియా-మారిషస్ హెల్త్ పార్టనర్‌షిప్ ప్రాజెక్ట్ లో భాగంగా ప్రజారోగ్య సంరక్షణను పెంపొందించడానికి తక్కువ ఖర్చుతో కూడిన, భారత్ లో తయారైన మందులను ఈ జన ఔషధి కేంద్రం ద్వారా సరఫరా చేస్తారని మంత్రి చెప్పారు. అంతకుముందు విదేశాంగ మంత్రి

డాక్టర్ ఎస్ జైశంకర్ మారిషస్‌లోని గ్రాండ్ బోయిస్‌లో భారత నిధులతో మెడి క్లినిక్ ప్రాజెక్ట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జైశంకర్, గ్రాండ్ బోయిస్ ప్రాంతంలో 16 వేల మందికి ఆరోగ్య సంరక్షణ కల్పించడానికి ఇది తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మారిషస్‌ప్రధాని ప్రవింద్‌కుమార్ జగ్నాధ్ తో ఇతర అధికారులు పాల్గొన్నారు.

- ఎన్ ఎస్ డి

**SC NEET HEARING**

NEET-UG 2024 వివాదానికి సంబంధించిన పలు దావాలపై సుప్రీంకోర్టు నేడు విచారణ చేపట్టనుంది. నీట్-యుజి 2024 నిర్వహణలో జరిగిన అవకతవకలు, పరీక్షను రద్దు చేయడం, మళ్లీ పరీక్ష నిర్వహణ వంటి అంశాలపై విచారణ వంటి వాటితో సహా పిటిషన్‌లపై విచారణను కేంద్రం, జాతీయ పరీక్షల నిర్వహణ సంస్థ NTA, ఇతర సంస్థల ప్రతిస్పందనలు రావాల్సి ఉండటంతో జులై 11 న అత్యున్నత న్యాయస్థానం నేటికి వాయిదా వేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దివాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం 40కి పైగా దావాలను విచారించనుంది. కాగా NEET-UG 2024పై వరుసగా వివిధ హైకోర్టులలో దాఖలై, పెండింగ్‌లో ఉన్న కేసులను బహుళ వ్యాజ్యాలను నివారించడానికి వాటన్నింటినీ సుప్రీంకోర్టుకు బదిలీ చేయాలని కోరుతూ NTA దాఖలు చేసిన దావా తో సహా పలు పిటిషన్లు వీటిలో ఉన్నాయి.

NSD

**SC JUDGE-OATH**

జస్టిస్ నాంగ్మీకాపమ్ కోటీశ్వర్ సింగ్, జస్టిస్ ఆర్. మాధవన్ ఈరోజు సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఇరువురి చేత భారత ప్రధాన న్యాయమూర్తి డి.వై. చంద్రచూడ్ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ పదోన్నతికి ముందు జస్టిస్ కోటీశ్వర్ సింగ్ జమ్ము కాశ్మీర్, లడఖ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగానూ, జస్టిస్ ఆర్. మాధవన్ మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగానూ ఉన్నారు.

- ఎన్ ఎస్ డి

**BANGLADESH SHUTDOWN**

బంగ్లాదేశ్ లో కోటా రిఫార్మ్ మూవ్ మెంట్ ల సమన్వయ కమిటీ - కోటా వ్యవస్థలో సంస్కరణలు తీసుకురావడానికి, విద్యార్థి ఉద్యమకారులపై జరిగిన దాడులకు వ్యతిరేకంగా శాంతియుతంగా దేశవ్యాప్తంగా పూర్తి బంద్ పాటించాలని పిలుపునిచ్చింది. ఈ బంద్ పరిధిలోకి ఆస్పత్రులు, ఇతర అత్యవసర సేవలు రావని ప్రకటించారు. ఈ ఉదయం ఢాకాలో పోలీసులకు, ఉద్యమకారులకు జరిగిన ఘర్షణల్లో ఒక యువకుడు మరణించగా, పలువురికి దేశవ్యాప్తంగా జరిగిన ఘర్షణల్లో గాయాలయ్యాయి. దేశంలోని శాంతిభద్రతలను కాపాడడానికి పలు పోలీసు విభాగాలకి అదనంగా 229 ప్లాటూన్ల బంగ్లాదేశ్ సరిహద్దు రక్షణ దళాలను ప్రభుత్వం మొహరించింది. ఇదిలావుండగా ఈ ఉద్యమంలో ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం, ప్రస్తుత అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోవడంతో ఆ దేశ ప్రధానమంత్రి షేక్ హసీనా నిన్న న్యాయవిచారణకు ఆదేశాలు జారీ చేశారు.

- ఎన్ ఎస్ డి

V/C-MAHARASHTRA -NAXALITES KILLED

మహారాష్ట్రలోని గడ్చిరోలిలో ఎటపల్లి బ్లాక్‌లోని వందోలి గ్రామంలోని అడవిలో నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్ నిర్వహిస్తున్న పోలీసులపై నక్సలైట్లు నిన్న ఉదయం కాల్పులు జరిపారు. ఎన్‌కౌంటర్‌లో 12 మంది నక్సలైట్లు మరణించారని గడ్చిరోలి పోలీసు సూపరింటెండెంట్ నీలోత్పాల్ తెలిపారు. ఎన్‌కౌంటర్ తర్వాత, పోలీసులు 12 మంది నక్సలైట్ల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. వారు వద్దనున్న ఆటోమేటిక్ ఆయుధాలు మందుగుండు సామగ్రిని కూడా స్వాధీనం చేసుకున్నారు. ఆరు గంటలపాటు జరిగిన ఈ కాల్పుల్లో ఒక పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్, కానిస్టేబుల్ గాయపడగా వారిని చికిత్స నిమిత్తం నాగ్‌పూర్‌కు తరలించారు. కాగా, ఈ ఆపరేషన్ విజయవంతం చేసిన గడ్చిరోలి పోలీసులను ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే అభినందించారు. ఈ చర్య గడ్చిరోలి జిల్లాలో నక్సల్స్ కార్యకలాపాలకు గట్టి దెబ్బ అని

అన్నారు. వారు ప్రదర్శించిన ధైర్య సాహసాలకు గడ్చిరోలి పోలీసులకు 51 లక్షల రూపాయల రివార్డును  హోంమంత్రి  ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ప్రకటించారు.

NSD

**CHHATTISGARH- MAOIST ATTACK**

కాగా ఇదే తరహాలో ఛత్తీస్‌గఢ్‌లో నిన్న అర్థరాత్రి మావోయిస్టులు జరిపిన దాడిలో స్పెషల్ టాస్క్ ఫోర్స్‌కు చెందిన ఇద్దరు జవాన్లు మరణించారు. ఈ ఘటనలో నలుగురు జవాన్లు గాయపడ్డారు.  రాష్ట్రంలోని బీజాపూర్,  సుక్మా జిల్లాల సరిహద్దులో మావోయిస్టులకు వ్యతిరేకంగా ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందం కార్యకలాపాలు నిర్వహిస్తున్నప్పుడు, వీరిని లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులు IEDని పేల్చినట్టు తెలుస్తోంది. గాయపడిన జవాన్లను వాయు మార్గంలో తరలించారు.

NSD

**TELANGANA-WOMEN'S COMMISSION**

తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా మహిళా హక్కుల కార్యకర్త నేరెళ్ల శారద నిన్న హైదరాబాద్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మహిళా సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తోసహా ఇతర మంత్రులు పాల్గొన్నారు. ఈ మేరకు గత వారం విడుదల చేసిన ప్రభుత్వ ఉత్తర్వులో కమిషన్ సభ్యురాలిగా ఉన్న శారదను ప్రస్తుత ఛైర్పర్సన్ సునీత లక్ష్మారెడ్డి రాజీనామా సమర్పించడంతో ఛైర్‌పర్సన్‌గా నియమితులయ్యారు.

NSD

WOMENS CRICKET ASIA CUP

మహిళల క్రికెట్‌లో టీ20 ఆసియా కప్ టోర్నమెంట్ శ్రీలంకలోని దంబుల్లాలో రేపటి నుంచి ప్రారంభం కానుంది. టోర్నీలోని అన్ని మ్యాచ్‌లు రంగి దంబుల్లా అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతాయి. టోర్నీలో భాగంగా రేపు గ్రూప్-ఎలో జరిగే తొలి మ్యాచ్‌లో యునైటెడ్ అరబ్

ఎమిరేట్స్, నేపాల్ మధ్య మ్యాచ్ జరగనుంది. ఆ తర్వాత రోజు జరిగే గ్రూప్-ఎలో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ తమ చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడుతుంది. గ్రూప్ Aలో నేపాల్, UAEతో పాటు భారత్, పాకిస్తాన్ జట్లు ఉండగా, ఆతిథ్య శ్రీలంక, బంగ్లాదేశ్, థాయ్‌లాండ్ మలేషియా జట్లు గ్రూప్ Bలో ఉన్నాయి. ప్రతి గ్రూప్ నుండి మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు జులై 26న జరిగే సెమీ-ఫైనల్‌లో తలపడతాయి. జులై 28న ఫైనల్ మ్యాచ్ జరగనుంది.

NSD

**KARNATAKA-JOB QUOTA**

కన్నడిగులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ కోటా కల్పించేందుకు రూపొందించిన ముసాయిదా బిల్లును, పారిశ్రామిక సంస్థలు, నిపుణులు అభ్యంతరాలు తెలపడంతో కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలికంగా నిలిపివేయాలని నిర్ణయించింది. పరిశ్రమలు, కర్మాగారాలు, ఇతర సంస్థలలో స్థానిక అభ్యర్థులకు ఉపాధి బిల్లు 2024 గత సోమవారం కర్ణాటక రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో ఆమోదించారు. మేనేజ్‌మెంట్ ఉద్యోగాల్లో 50 శాతం, నాన్ మేనేజ్‌మెంట్ ఉద్యోగాల్లో 75 శాతం, ప్రైవేట్ రంగంలో గ్రూప్ సి, గ్రూప్ డి ఉద్యోగాల్లో 100 శాతం కన్నడిగులకు రిజర్వేషన్లు కల్పించాలని ఈ బిల్లులో ప్రతిపాదించారు. కాగా, విస్తృత సంప్రదింపుల పూర్తయ్యేవరకు బిల్లును తాత్కాలికంగా నిలిపివేస్తామని, తర్వాత ఆమోదిస్తామని ముఖ్యమంత్రి ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

NSD

BIDEN COVID POSITIVE

అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ లాస్ వెగాస్‌లో తన మొదటి కార్యక్రమం తర్వాత కోవిడ్ 19 బారిన పడ్డారు. ప్రెసిడెంట్ బిడెన్‌కు టీకాలు అందించారు. ఆయన తేలికపాటి లక్షణాలతో ఉన్నట్లు తెలుస్తోంది. శ్వేత సౌధం సమాచార మాధ్యమాల కార్యదర్శి కరీన్ జీన్-పియర్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ, అధ్యక్షుడు బిడెన్ డెలావేర్‌కు తిరిగి వస్తారని, అక్కడ ఆయన స్వచ్ఛందంగా ఐసోలేషన్లో ఉంటారని, అయినప్పటికీ ఆ సమయంలో తన విధులన్నింటినీ

పూర్తిగా కొనసాగిస్తారని తెలిపారు. అధ్యక్షుడి ఆరోగ్య పరిస్థితిపై శ్వేత సౌధం ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని అందిస్తుందని కూడా ఆయన తెలిపారు.

NSD

**REV: BIDEN-TRUMP**

కాగా అధ్యక్షుడు జో బైడెన్ పై ఆయన కోవిడ్-19 కు గురైన నేపథ్యంలో ఎన్నికల నుండి తప్పుకోవాలన్న ఒత్తిడి ఎక్కువైంది. డెమోక్రటిక్ పార్టీ నేత, ఆ పార్టీ కాలిఫోర్నియా ప్రతినిధి ఆడం షిఫ్ బహిరంగంగా అధ్యక్షుడు జోబైడెన్ ని ఎన్నికల నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. మరొక సీనియర్ నాయకుడు చుక్ షుమ్యార్ కూడా బైడెన్ వయస్సు, ఆరోగ్యం, శరీర దారుఢ్యం లాంటి సమస్య కారణంగా, ఆయన తన ఎన్నికల ప్రచారం నుంచి తప్పుకోవాలని, ఇది దేశానికి, డెమొక్రటిక్ పార్టీకి మంచిదని అభిప్రాయపడ్డారు. కాగా నవంబర్ లో జరగనున్న అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ కి పోటీగా డెమొక్రటిక్ పార్టీ జో బైడెన్ ని తమ అభ్యర్థిగా నిలిపింది.

\- ఎన్ ఎస్ డి

AMARNATH YATRA - JAMMU

జమ్మూలోని భగవతి నగర్ యాత్రి నివాస్ బేస్ క్యాంప్ నుండి మరో 4383 మందితో తీర్థయాత్ర యాత్రికుల బృందం కాశ్మీర్ లోయలో అమర్‌నాథ్ గుహ పుణ్యక్షేత్రానికి బయలుదేరింది. ఈ తెల్లవారుజామున 157 వాహనాలతో యాత్రికులు బేస్ క్యాంపు నుంచి బయలుదేరారు. ఈ బృందంలో 3222 మంది పురుషులు, 1071 మంది మహిళలు, 8 మంది పిల్లలు, 67 మంది సాధువులు, 15 మంది సాధ్వీలు ఉన్నారు. వీరిలో 1701 మంది యాత్రికులు తెల్లవారుజామున 3:14 గంటలకు బాల్టాల్ బేస్ క్యాంప్‌కు, 2682 మంది పహల్గామ్ బేస్ క్యాంప్‌కు తెల్లవారుజామున 4:00 గంటలకు బయలుదేరారు. అక్కడి నుండి వారు పవిత్ర గుహకు తదుపరి ప్రయాణం కొనసాగించడం కోసం బయలుదేరుతారు.

NSD

**JAISHANKAR- JAN AUSHADI MAURITIUS**

External Affairs Minister Dr S Jaishankar inaugurated India's first overseas Jan Aushadi Kendra in Mauritius yesterday. He was joined by Mauritius Prime Minister Pravind Kumar Jugnauth during the inauguration. In a social media post, Dr Jiashankar said this Aushadi Kendra is the delivery of the promise made by Prime Minister Narendra Modi earlier this year. He further said that the India-Mauritius health partnership project will supply cost-effective, Made-in-India medicines to augment public healthcare and enhance well-being. Earlier, External Affairs Minister Dr. S Jaishankar inaugurated the Mediclinic project at Grand Bois in Mauritius with Indian grant assistance, calling it the newest expression of our friendship. Speaking at the inauguration of the project, Dr. Jaishankar said, the initiative will provide secondary health care for 16,000 people in the Grand Pois area. Expressing pride, the External Affairs Minister said that health is a priority and all of us have become health conscious.

**SC JUDGE-OATH**

Justice Nongmeikapam Kotiswar Singh and Justice R Mahadevan today took oath as Judges of the Supreme Court. Chief Justice of India Justice DY Chandrachud administered the oath to both the Judges. Before his elevation to the Apex Court, Justice Nongmeikapam Kotiswar Singh was Chief Justice of Jammu and Kashmir and Ladakh High Court. Justice R Mahadevan was Judge of Madras High Court.

**<><>ANUPAM/1130HRS**

**REV: BIDEN-TRUMP**

**United States** President Joe Biden is facing increasing pressure to quit the presidential election race as he tested positive for Covid 19. The influential Democratic party leader and representative for California Adam Schiff has publicly asked President Biden to quit the race. The ABC News reported that another senior leader Chuck Schumer, the Senate majority leader and the most senior Democrat in Congress, had told Biden that it would be better for the country and the Democratic party if the

president ended his re-election campaign following concern over his age related health and fitness issues. The democratic party has picked Mr Biden to face his republican challenger Donald Trump in the November election. Meanwhile, at the ongoing national convention of the republican party at Milwaukee Mr Trump'srunning mate and vice presidential candidate J.D. Vance urged voters to choose a new path. Mr Vance was introduced to the repulican national convention last night by his Indian origin wife Ms Usha Vance. Mr Trump will address the repubician national convention tonight. Donald Trump and J. D Vance will face the Democratic ticket of President Joe Biden and Vice President Kamala Harris in the November 5 election.

**BANGLADESH SHUTDOWN**

In Bangladesh, the coordination committee of the Quota Reform Movement today called for a peaceful "Complete Shutdown" across the country to push their demand for reform in the quota system and to protest the attacks on student protesters. They declared a nationwide shutdown except the hospitals and other emergency services. This morning, a young man was killed in clashes between quota reform protesters and the police in Dhaka and several others injured in different parts of the country. The government has deployed 229 platoons of Border Guard Bangladesh (BGB) in addition to various police agencies across the country to maintain law and order situation. Meanwhile, Bangladesh Prime Minister Sheikh Hasina yesterday announced for a judicial enquiry in the recent unwanted incidents in which six people lost their lives during the ongoing movement. She also unequivocally announced that steps would be taken to ensure that those who committed crime, whoever they were, would get the appropriate punishment. The students and teachers of universities have been staging protests demanding quota reforms in government jobs since 1st of July. Six people were killed and scores were injured on Tuesday as students' protests against the job quota across the country turned deadly amid alleged attacks by police and ruling party affiliated student organisations on protesters. The protests started in response to a verdict by the High Court on 5th of June 2024, which declared the 2018 government circular cancelling the 30% quota for freedom fighters' descendants in government jobs, illegal. The circular was issued in the wake of the 2018 Bangladesh quota reform movement. Meanwhile, the United Nations has urged the Bangladesh government to protect the protesting students demanding quota reforms in the government jobs against any form of threat or violence. Stéphane Dujarric, spokesman for the Secretary-General, briefing

in New York on Tuesday said that the UN was very much aware of the situation, which they were following closely and with concern.

The University Grants Commission of Bangladesh on Tuesday night said all public and private universities, its affiliated medical colleges and other institutions, will remain closed until further notice for the sake of students' safety. The Education Ministry also announced on Tuesday the closure of all secondary and higher secondary educational institutions including polytechnic institutes until further notice. After the independence of Bangladesh, 30 percent of the jobs were reserved for freedom fighters. In 1997, the government extended the quota to children of freedom fighters. In 2010, it was further expanded to include the grandchildren of freedom fighters. In 2018, following nationwide protests against this quota system, a government circular cancelled the quota system for first- and second-class jobs. However, on June 5, 2024, the High Court ruled on a writ petition filed by the descendant of a freedom fighter and six others. The HC said the 2018 circular was illegal, meaning quotas were re-established in government recruitment once more. The government has appealed this ruling.

**UN GAZA**

United Nations Secretary-General Antonio Guterres has urged a renewed emphasis on a political resolution to the persistent crisis in Gaza. During the Security Council debate on Gaza, Courtenay Rattray, chef de cabinet of the UN secretary-general, emphasized the need to refocus on finding a political solution that will end the occupation and resolve the conflict in line with international law, and relevant United Nations resolutions. Rattray highlighted the severe circumstances in Gaza, characterised by ongoing conflict and lawlessness.

**SC NEET HEARING**

The Supreme Court is scheduled to hear today a batch of petitions related to NEET-UG 2024 controversy. On July 11, the top court had adjourned till today the hearing on the pleas including those seeking cancellation of the exam, re-test and probe into alleged malpractices in the conduct of NEET-UG 2024, as the responses of the Centre and the National Testing Agency, NTA were yet to be received by some parties. A bench of Chief Justice D Y Chandrachud and Justice J B Pardiwala and Manoj Mishra will hear over 40 petitions. These petitions also include those filed by the NTA seeking transfer of

cases pending against it in various high courts on the NEET-UG row to the Supreme Court to avoid multiplicity of litigations. <><>

**KARNATAKA-JOB QUOTA**

The Karnataka State Government has decided to put on hold the draft Bill that ensured Job quota for Kannadigas in the private sector after industry bodies and experts expressed their reservations. The Karnataka State Employment of Local Candidates in the Industries, Factories and Other Establishments Bill 2024 was passed in the Cabinet meeting last Monday. It proposed the appointment of Kannadigas to 50 percent of management positions and 75 percent of non management positions and 100 percent reservation for Group C and Group D posts in the private sector. However the Chief Minister has posted on X that the bill will be put on hold and passed after wider consultations. More from our Correspondent :

**(V/C-SUDHINDRA)**

***"The Karnataka State Government had to step back on the Kannadigas quota bill after industry backlash. The Industry leaders Kiran Mazumdar Shaw and Mohandas Pai expressed their displeasure over the quota bill on social media. The IT industry body Nasscom had warned that the proposal will erode technology hub status of Karnataka and reverse the progress made so far. The Federation of Karnataka Chamber of Commerce and Industries had sought a meeting with the Chief Minister to reconsider the proposed bill. After the anguish expressed by the private sector industries, the Chief Minister has said that the proposed Bill is temporarily put on hold and will be implemented after consultations. Sudhindra, Akashvani News, Bengaluru."***

**TELANGANA-WOMEN'S COMMISSION**

Women's rights activist Nerella (नेरेळ्ळा) Sharada took charge as the chairperson of

Telangana State Women's Commission in Hyderabad yesterday. Ministers including Irrigation Minister Uttam Kumar Reddy and Women Welfare Minister Seethaka were also present on the occasion. A government order released last week to this effect stated that Sharada, who was a member of the Commission, has been elevated to the Chairperson's post after her predecessor Sunitha Lakshma Reddy submitted her resignation. Sunitha Lakshma Reddy had assumed charge as the women's commission chief in 2021, and her tenure normally will have continued till 2026. But her resignation necessitated the government to appoint the new chairperson.

**BIDEN COVID POSITIVE**

United States President Joe Biden has tested positive for Covid-19 following his first event in Las Vegas. President Biden is vaccinated and he is experiencing mild symptoms. White House Press Secretary Karine Jean-Pierre said in a statement that Mr Biden will be returning to Delaware where he will self-isolate and will continue to carry out all of his duties fully during that time. The Press Secretary further said that the White House will provide regular updates on the President's status.

**BELARUS VISA FREE**

The Ministry of Foreign Affairs of Belarus in a statement said that it will introduce a visa-free policy for 35 European countries. The policy will come into effect from tomorrow and will last till 31st of December this year. Citizens from 35 countries, including members of the European Union and the United Kingdom, can stay in Belarus for 30 days at a time without a visa. The statement said that in order to further demonstrate Belarus's commitment to openness, peace and good neighbourliness, and to simplify personnel exchanges, Belarusian President Alexander Lukashenko supports citizens of 35 European countries to temporarily enter and stay in Belarus through road and rail checkpoints without a visa.